# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ










తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి:2 సంచిక: 255 (కాంప్లిమెంటరీ కాపీ) 12-6-2024 పేజీలు : 12 Digital Edition


# విద్యుత్ కొనుగోలుపై కేసీఆర్‌కు నోటీసులు

- ఈ నెల 15 లోపు విచారణకు హాజరు కావాలి
- డీల్ లో మీ పాత్ర ఏంటో చెప్పండి
- జస్టిస్ నరసింహ రెడ్డి కమిషన్ ఆదేశాలు
- ఛత్తీస్‌గఢ్ నుండి విద్యుత్ కొనుగోలు
- 1000 మెగావాట్ల కొన్నట్లు డీల్
- అప్పటి నుండి బీఆర్ఎస్ పై విమర్శలు
- విచారణ చేస్తాం అని అప్పట్లోనే అన్న కాంగ్రెస్
- లోటుపట్లు తెల్చే పనిలో కమిషన్
- త్వరలో మరికొంత మందికి నోటీసులు





హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు పవన్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఛత్తీస్ గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్లపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ నెల 15 లోపు విద్యుత్ ఒప్పందంలో కేసీఆర్ పాత్రపై వివరణ ఇవ్వాలని జస్టిస్ నరసింహారెడ్డి నోటీసులు పంపారు. అయితే జులై 30 వరకు సమయం ఇవ్వాలని కేసీఆర్ కమిషన్ ను కోరారు. తెలంగాణలో విద్యుత్ కొనుగోలు అంశం తీవ్ర చర్చనీయాంశం అవుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే విద్యుత్ కొనుగోళ్ల అంశంపై విచారణకు ఆదేశించింది. దీనిపై విచారణకు జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ను నియమించింది. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ ఒప్పందాలపై లోటుపాట్లు తేల్చాలని కమిషన్ ను ఆదేశించింది. దీంతో జస్టి నరసింహారెడ్డి... మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారు.

జస్టిస్ నరసింహారెడ్డి నేతృత్వంలోని కమిషన్ మాజీ సీఎం కేసీఆర్ పదవీకాలంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలలో తన ప్రమేయంపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. జూన్ 15లోగా సమాధానం ఇవ్వాలని కమిషన్ కోరింది. దీనిపై స్పందించిన కేసీఆర్ జులై 30 వరకు తనకు అదనపు సమయం కావాలని కోరుతూ లేఖ రాశారు. యాదాద్రి, దామరచర్ల విద్యుత్ ప్లాంట్లకు సంబంధించిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కమిషన్ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పీపీఏలలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు ముమ్మరం చేసింది. ఛత్తీస్‌గఢ్ నుంచి 1,000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ప్రతిపాదనపై కూడా విచారణ జరుగుతోంది.

**త్వరలో అధికారులకు నోటీసులు**

ఈ మేరకు సోమవారం తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో మాజీ చైర్మన్,

మిగితాది 2లో...



## రవాణా శాఖ లో చట్టానికి లోబడి రెవెన్యూ పెంచేందుకు చర్యలు తీసుకోండి



- స్కూల్ బస్సుల ఫిట్నెస్ పై తనిఖీలు నిర్వహించాలి
- ఎన్ ఫోర్స్ మెంట్ ను బలోపేతం చేసి చెక్ పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉంచాలి
- రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన రవాణా శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో కాన్ఫరెన్స్ హల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారులు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు, ఆర్టీవో లు తదితర అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా చట్టానికి లోబడి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రెవెన్యూ పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు.. త్రైమాసిక టాక్స్ వసూలు కు సంబంధించి తక్కువగా నమోదు చేసిన వివిధ జిల్లాల అధికారులకు తమ పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. 100 శాతం పన్ను వసూలు చేసిన జిల్లా అధికారులను అభినందించారు. సమావేశానికి రాని

మిగితాది 2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ ట్విస్ట్

- ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌కు రెడ్ కార్నర్ నోటీసులు
- వీళ్లిద్దరూ తప్పించుకుని తిరుగుతున్నట్లు పోలీసుల వెల్లడి
- ముందస్తు ప్లాన్ ప్రకారమే విదేశాలకు
- మొదట లుక్ ఔట్ నోటీసులు.. తర్వాత బ్లూకార్నర్ నోటీసులు



2లో..

## త్వరలోనే అందరికీ కొత్త రేషన్ కార్డులు

తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు జారీపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటన చేశారు. రేషన్ కార్డుతో ఆరోగ్యశ్రీ, పింఛన్, ఫీజు రీయింబర్స్మెంట్, ఇతర ప్రభుత్వ పథకాలు ముడిపడి ఉన్నాయి. దీంతో కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో రేషన్ కార్డుల జారీపై కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించేందుకు కసరత్తు చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మూడు నెలల తర్వాత రేషన్ షాపుల్లో సన్నబియ్యం

మిగితాది 2లో...



- ఆరోగ్యశ్రీ, పింఛన్‌కు రేషన్ కార్డు ముడి
- రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం
- కసరత్తు చేస్తున్న అధికారులు
- ఎన్నికల హామీ నెరవేర్చేందుకు కసరత్తు
- సామాన్యులకు ఆదా కానున్న డబ్బులు
- అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తామన్న మంత్రులు

## 24 నుంచి పార్లమెంట్ సమావేశాలు

- 22న పూర్తి స్థాయి బడ్జెట్
- 24, 25న తేదీల్లో ఎంపీల ప్రమాణం
- 26న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక



2లో..

## బాడ్ టైం!




## మంత్రులకు 'ల్యాండ్ క్రూయిజర్'

- కేసీఆర్ విజయవాడలో దాచిపెట్టినవే..
- ఇప్పటి దాకా సీఎంకే ల్యాండ్ క్రూయిజర్ కార్లు
- ఇక మంత్రులకు సమకూర్చుతున్న ప్రభుత్వం
- స్పష్టం చేసిన ప్రొటోకాల్ డిపార్ట్‌మెంట్




హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని మంత్రులందరికీ ఖరీదైన ల్యాండ్ క్రూయిజర్ కార్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఒక్కో మంత్రికి ఒక్కో

మిగితాది 2లో...

## సిద్దిపేట స్విమ్మింగ్ పూల్ లో పడి బాలుడు మృతి

- బాలుడిది సిద్దిపేట పట్టణం లింగారెడ్డిపల్లి
- బాసర ట్రిపుల్ ఐటీలో విద్యాభ్యాసం
- సెలవుల్లో ఇంటికొచ్చిన గిరీష్
- లోతుగా ఉన్న పూల్‌లో దూకడంతో మృతి

6లో..



## సింగరేణికి గుడ్ న్యూస్

- కారుణ్య నియామక వయోపరిమితి పెంపు
- 48 ఏండ్లకు పెంచుతున్నట్టు ప్రకటన
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- 2018, మార్చి 9 కటాఫ్ తేదీగా నిర్ణయం

300 మంది నిరుద్యోగులకు వెంటనే లబ్ధి

2లో..



సింగరేణి కారుణ్య నియామక ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారసుల గరిష్ట వయో పరిమితి 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

# బడిఈడు పిల్లలంతా బడిలో చేరాలి

- ఆశ్రమ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన
- విశాలమైన క్రీడా స్థలం సౌకర్యవంతమైన భవనాలు

గత 5 సం"రాల నుంచి 10వ, తరగతి ఫలితాలలో మా పాఠశాల విద్యార్థులే మండల టాపర్లు

కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన

పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలచందర్




**కుల్కచర్ల,ప్రజాగొంతుక (ఘంటసాల):** బడిఈడు పిల్లలంతా బడిలో చేరాలి చేరాలని కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు ముమ్మరంగా బడిబాట కార్యక్రమం నిర్వహించినారు. వికారాబాద్ జిల్లా దోమ మండలం మోత్కూర్, ఐనపూర్ చెంచు కాలనీ,కేశీలమ్మ తాండ,భోజ్య నాయక్ తాండ మరియు చౌడాపూర్, మమ్మదాబాద్ పరిధిలోని వివిధ గ్రామాలలో, తాండలలో కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కె.బాలచందర్ ఆదేశాల అనుసారంగా పాఠశాల అధ్యాపక బృందం ప్రొపెసర్ ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం మంగళవారం రోజు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున తాండలలో, గ్రామాలలో ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, బడిబాట కార్యక్రమంలో బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా బడిని వదిలిపెట్టి ఇతరత్రా పనులు చేయకూడదని, ప్రతి పిల్లవాడు బడిలో ఉండే విధంగా బాధ్యయూతంగా తల్లిదండ్రులు చోరువ తీసుకోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో మీ పిల్లల్ని చేర్పించాలని అన్నారు. అదేవిధంగా గ్రామంలోని ప్రతి ఒక్క విద్యావంతులు,మేధావులు, నాయకులు,యువజన సంఘం సభ్యులు అందరూ తోడ్పాటును, సహకారాన్ని అందించాలని తల్లి దండ్రులను కోరారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 3 నుంచి 10వ, తరగతి వరకు ఇంగ్లిష్ మీడియంలో విద్యాబోధన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. మా ఆశ్రమ పాఠశాలలో విశాలమైన గ్రౌండ్, మంచి భవనం ఆకర్షణీయంగా ఆహ్లాదకరంగా అన్ని హంగులతో కూడిన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ఉంటుందని పేర్కొన్నారు. జూన్ 12న పాఠశాల ప్రారంభ సమ యానికి విద్యార్థులకు ఆహ్లాదకరమైన తరగతి గదులతో కూడిన పాఠశాల వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చేరాలని ఉచిత సౌకర్యాలను,ఉచితంగా 4జతల యూనిఫాం,రెండు గుడ్లు, రెండు అరటి పండ్లు, ఉదయం సాయంత్రం స్నాక్స్,మూడు పూటల భోజనం,ప్రతి ఆదివారం చింకెనుతో కూడిన భోజనం,ఉచిత పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్,వర్క్ షీట్స్ తదితర సదుపాయాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్, రాజు,పాండు, హరిప్రసాద్,చందర్, మోహన్, బాలమణి, బాల్ రాజు,ఘంటసాల పెంటయ్య, పురుషోత్తం, బాల్య,హన్మ్య, రాజా, రాము పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రయివేటు విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక /కేసముద్రం /జూన్/ 11



మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నియమ నిభంధనలు పాటించకుండా సామాన్య,నిరుపేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ పుట్టగొడుగుల్లా వెలసిన ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండల పరిధిలో మరియు జిల్లా వ్యాప్తంగా ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు సాధారణ. మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నర్సరీ నుండి మొదలుకొని పదవతరగతి వరకు నాణ్యత గలా విద్యను అందిస్తామని చెప్తూ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మండల కేంద్రం లో ఒక ప్రముఖ విద్యాసంస్థ నర్సరీ విద్యార్థుల కు 17500 రూపాయలు మొదలుకొని పదవతరగతి వారికి 85000 రూపాయలు అని బాహాటంగానే ఫీజుల ధరలు చూపే బోర్డులను ప్రదర్శిస్తున్నారని అన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో జాయిన్ అయిన క్రమం నుండి విద్యాసంవత్సరం ముగిసే వరకు ఇంకా లెక్కలేనన్ని ఫీజులు వసూళ్లకు పాల్పడుతూ ఒకవేళ ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉన్న విద్యార్థులను తోటి విద్యార్థుల ముందు చిన్న చూపు చూడడం .పరీక్షలకు హాజరుకానివ్వకపోడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇప్పటికయినా తల్లిదండ్రులు మేల్కొని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అమ్మ ఆదర్శ పథకం ద్వారా నాణ్యమైన విద్య ను అందించాలనే ప్రణాళికతో ముందుకు పోతున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చదువుకోవడానికి సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ప్రయివేటు విద్యాసంస్థలల్లో చదివే జర్నలిస్టు ల పిల్లలకు రాయితీతో కూడిన ఫీజులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రయివేటు విద్యాసంస్థల ఆర్థిక దోపిడీ ని అరికట్టే చర్యలు తీసుకోవాలని కోరారు.

## చర్లకు డయాలసిస్ సెంటర్ మంజూరు. ఎమ్మెల్యే తెల్లం కృషి మరువలేనిది

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. చర్ల మండలంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారికి ఉచితంగా డయాలసిస్ సేవలు అందించాలని నిర్ణయించిందని ఈ మేరకు సంబంధిత అధికారులకు ఉత్తర్వులు కూడా జారీ చేసిందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఓ ప్రకటనలో తెలిపారు. రోగులకు డయాలసిస్ చేయించుకోవటం ఆర్థికంగా భారంగా మారిందని ఈ నేపథ్యంలో వారి కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పలుమార్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నట్లు ఎమ్మెల్యే తెల్లం తెలిపారు. మండలంలో నెలకొన్న సమస్యపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్ల మండలానికి డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ప్రస్తుతం కిడ్నీ సంబంధిత వ్యాధులతో ఎందరో అభాగ్యులు ప్రాణాలు కోల్పోతున్నారని వారిలో పేదలే అధికంగా ఉన్నారు. డబ్బుతో కూడుకున్న వైద్యాన్ని చేయించుకోలేక పేదరికంతో బాధపడుతూ ప్రాణాలను కోల్పోతు న్నారని, ఈ విషయమై చర్ల తమ మండల పర్యటనకు వచ్చిన తనకు ప్రజలు తెలియజేశారన్నారు. అందుకే ప్రభుత్వంతో మాట్లాడి డయాలసిస్ సెంటర్ను మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ మేరకు చర్ల మండల ప్రజలు ఎం.ఎల్.ఎ తెల్లం కు కృతజ్ఞతలు తెలిపారు.

## అంజన శ్రీ కి చేయూత

ప్రజా గొంతుక న్యూస్

రాయికల్



రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామానికి చెందిన బొమ్మకంటి నాగరాజు - గౌతమిల కూతురు కళాకారిణి దివ్యాంగురాలైన అంజన శ్రీకి, రామాజీపేట గ్రామంలో బొమ్మ కంటి నాగరాజు తో పాటు పదో తరగతి చదివిన 2003-04 బ్యాచ్ స్నేహితులు 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ తన కూతురి పరిస్థితి తెలుసుకున్న స్నేహితులు ఆర్థిక సహాయం అందించడం ఆనందాన్ని కలిగించిందని,మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి తన కూతురుకు ఆర్థిక సహాయం చేయాలని అన్నారు.

## గృహ జ్యోతి పథకం వెంటనే అమలు చేయాలి

సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్



ప్రజా గొంతుక /జూన్ 11/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాజేంద్రనగర్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగియడంతో 6 గ్యారంటీలను కొన్ని అమలు చేయడం జరిగింది ప్రధానమైనటువంటి హామీలను అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే గృహజ్యోతి పథకం అమలు చేస్తామని చెప్పడం జరిగింది. గృహ జ్యోతి పథకం క్రింద వినియోగదారులకు 200 యూనిట్లు వరకు వచ్చే బిల్లులు జీరో క్రింద బిల్లులు అమలు చేయాలి అన్నారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో అమలు చేస్తున్నారు రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల్లో మరియు గ్రేటర్ పరిధిలో వచ్చే అని డివిజన్లో కూడా అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధాప్య పింఛన్లు 4వేలు, మహిళలకు 2500/- లు , గ్యాస్ సిలిండర్ 500/-లకే, ఇంకా అనేకమైనటువంటి హామీలు ఇవ్వడం జరిగింది. ఇచ్చినటువంటి అన్ని హామీలను అమలు చేయాలన్నారు. అమలు చేయకుంటే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపిఐ పార్టీ సీనియర్ నాయకులు,.నిరంజన్ గౌడ్, జి.సత్యం పాల్గొన్నారు.

## మావోయిస్టు అమర్చిన బూబీ ట్రాప్స్ కనుగొని ధ్వంసం.ఎస్పీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మావోయిస్టులు తమ వద్దకు ఎవరూ చేరుకోకుండా ఉండేందుకు మావోయిస్టులు ఏర్పాటు చేసి న బూబీ ట్రాప్స్ పోలీసులు గుర్తించారు. తెలంగాణ - ఛత్తీస్గఢ్ సరిహద్దు అటవీ ప్రాంతాల్లో వీటిని కనుగొని ధ్వంసం చేసినట్లు కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. మావోయిస్టులు దుశ్చర్యలతో ఆదివాసీ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. రెండ్రోజుల క్రితం దంతెవాడ సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు చనిపోయారు. అని ఎస్పీ తెలిపారు.

## కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఘన సత్కారం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం శారీరక మానసిక మనోధైర్యం కోసం కరాటే ప్రాక్టీస్ ఎంతో దోహదపడుతుందని ప్రభుత్వం ఈవిధంగా ఆడపిల్లలకు నిరంతరం ఉచిత కరాటే శిక్షణ ఇవ్వాలని ఆడవారిపై జరుగుతున్న దాడులు, హింసలు, అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు గత 40 రోజుల నుండి నిర్వహించబ డుతున్న కరాటే శిక్షణ నిర్వాహకులను శిక్షణ పొందుతున్న చిన్నారులను సీనియర్ నడక సాదకులు డాక్టర్ సీతయ్య, వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు లు అభినందించారు. ఈ సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ నందు కరాటే శిక్షణ పొందుతున్న చిన్నారులను పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసి యేషన్ ఆద్వర్యంలో చిన్నారులను ట్రైనింగ్ ఇచ్చిన వారికి ప్రోత్సాహకరంగా పండ్లు,గుడ్లు,బిస్కెట్స్,చాకోలెట్స్ ఇచ్చి వారిపై పూలు జల్లి కురిపించి ,ఆశీస్సులు అందజేశారు. అనంతరం కరాటే మాస్టర్స్ యం.సాయిరేఖ,పాషా,షకీరాలను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం డాక్టర్ సీతయ్య,రాకం శ్యామ్ బాబు మాట్లాడుతూ.నేటి పిల్లలు కరాటే విద్యను అభ్యశించడం వలన చక్కని క్రమశిక్షణ కలిగి ఉత్తమ పౌరులు కాగలు గుతారని కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దాతలు శ్రీనివాస రెడ్డి, షఫీ లను అభినందించిన వారిలో వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి కొండమీద వెంకట్, కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు, వెంకట్, సుదర్శన్,మూర్తి, నిరంజన్, శ్రీనివాస్,లింగయ్య, వీరయ్య, కృష్ణారెడ్డి సుదర్శన్ రెడ్డి, ప్రసాద్,దామోదర్ రెడ్డి,తార,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో సిపిఎం పార్టీ శిక్షణా తరగతులు




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల మున్సిపల్ కమిటీ సమావేశం ఆకుల ధర్మయ్య అధ్యక్షతన కార్యాలయము లో జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ మాట్లాడుతూ ఈనెల 15 16 తేదీలలో భువనగిరి పట్టణంలో జరుగు సిపిఎం పార్టీ జిల్లా క్లాసులకు జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శులు మండల కార్యదర్శి వర్గ సభ్యులు మున్సిపల్ కమిటీ సభ్యులు కార్యదర్శి వర్గ సభ్యులు శాఖ కార్యదర్శి తప్పకుండా రెండు రోజులు జరిగే క్లాసులకు హాజరుకావాలని రాబోయే కాలంలో ఎన్నికలు పార్టీ నిర్మాణం పై జరిగే క్లాసులకు ప్రాధాన్యత ఇచ్చి చౌటుప్పల్ మరియు మున్సిపల్ నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కార్యదర్శి అన్నారు ఈ సందర్భంగా ఆహ్వాన పత్రాలు విడుదల చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా బండారు నరసింహ అవ్వరు రామేశ్వరి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ నాయకులు దండ అరుణ్ కుమార్ బత్తుల దాసు గోష్క కరుణాకర్ ఉప్మాగుల శీను రమేష్ పాములపల్లి స్వామి చికూరు ఈదయ మూదాల రాములు కంచర్ల స్వామి బొమ్మ కంటి కృష్ణ ఎండి జానీ సప్పుడు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 92 ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించిన.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాలకు ఇంటి వద్దనే వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రధానంగా వయోవృద్ధులు, వికలాంగులకు సహాయం కొరకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా, జిల్లా వైద్య శాఖ అధికారి జె. వి. యల్ శిరీష, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి కె. మదన్ మోహన్, రాష్ట్ర ప్రోగ్రాం ఇంచార్జి స్వర్ణలత వారి నిర్దేశంతో మొబైల్ మెడికల్ కేర్ యూనిట్ ద్వారా ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు తలియచేశారు. చర్ల మండలం లోని భూరుగుపాడు గిరిజన గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించి 62 మందికి మందులు పంపిణి చేసినారు. మరియు అదేగ్రామంలో 22 కుటుంబాలకు టార్పలిన్స్ ను వారి గుడేశాల పైకప్పు కొరకు కప్పుట కొరకు టార్పలిన్ అందజేయడం జరిగింది. ఇప్పటి వరకు నీర్వహించిన వైద్య శిబిరాలలో 5870 మందికి వైద్య సహాయం అందించి మరియు మందులు పంపిణి చేసినారు. గర్భిణీసీలకు తలసీమియా సికెల్ సెల్ అనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినారు. దియాబెటిక్స్, హైపర్ టెన్షన్ వ్యాధుల సర్వే నిర్వహించగా, 260 మందికి షుగర్, 280 మందికిహైపర్ టెన్షన్ తో బాధపడుతున్నట్లుగా తెలిసినది . దాదాపుగ 6% పట్టణప్రాతం కంటే తక్కువ నమోదు అయినది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాలైన చర్ల,పర్ణశాల, నర్సాపురం, దుమ్ముగూడెం, దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నేటివరకు 92ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించారు.

## తెలంగాణ నినాదమే అతని వాదం

జూన్ 11 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు సకల జనులు మా రాష్ట్రము. మాకు. కావాలని కొట్లాడుతున్న తరుణంలో వలిగొండ మండలంలోని నాగారం గ్రామానికి చెందిన ఎల్లంకి స్వామి అనే ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్రమే తప్ప మాకు ఇక ఏది వద్దంటూ ఆనాడు ఉద్యమ నాయకుడు గా ఉన్న మొగుళ్ల శ్రీనివాస్ తో కలిసి అనేక ఉద్యమాలు పోరాటాలు చేసినటువంటి వ్యక్తి ఎల్లంకి స్వామి

ఒకరోజు హైదరాబాదులో మిలియన్ మార్చ్ ఉండగా అక్కడికి వెళ్లాలంటేనే అరెస్టులు బైండోవర్లు ఆనాటి సమైక్య పాలకులు వారి ఆదేశంతో స్థానిక పోలీసులు ముందుగానే పసిగట్టి హైదరాబాదుకు వెళ్ళవద్దని కట్టడి చేసినప్పటికీ ఎల్లంకి స్వామి మరి కొంతమందితో కలిసి ఒక్కరోజు ముందే హైదరాబాదుకు బస్సులో చేరుకొని అశోక్ నగర్ చౌరస్తా వద్ద భారీ కేట్లను. తొలగిస్తున్న సమయంలో పోలీసులు అకస్మాత్తుగా లాఠీచార్జి చేయడంతో పక్కనే ఉన్న లేడీస్ హాస్టల్ వైపు దూసుకెల్లడంతో పోలీసులు అక్కడ కూడా చేరుకోవడంతో పెద్ద పొడవైన గోడ దూకి జై తెలంగాణ అనుకుంటూ నినాదాలు ఇచ్చిన. వ్యక్తి ఎల్లంకి.స్వామి ఆనాడు తెలంగాణ అంటే సమైక్య పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన తెలంగాణ నినాదం ఆపేది లేదంటూ ముందుకు వెళ్లిన ఉద్యమకారుడు ఎల్లంకి స్వామి

ఇలాంటి ఉద్యమకారులు వలిగొండ మండలంలో అనేకమంది ఉండడం వలిగొండ గడ్డకు గర్వకారణం అని చెప్పుకోవచ్చు.

## డయాలసిస్,తోబాధపడుతున్న పేషెంట్ కు ఆర్థికసాయంఅందజేత..

గద్వాల సోషల్ రెస్పాన్స్ బిలిటి టీం సభ్యులు..

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



జోగులాంబగద్వాలజిల్లా గద్వాలతాలూకా, గద్వాలమండలంఅనంతపురం గ్రామానికి చెందిన సుచరిత( 41)భర్తనాగరాజుకి రెండు కిడ్నీ లు ఫెయిల్,అయ్యి,డయాలసిస్ తొ కాలం గడుపు తున్న క్రమంలో దీనికి తోడు ఊపిరి తిత్తులలో నీరుచేరి,తీవ్రఅనారోగ్యంతో బాధపడుతున్నది. ఈమె భర్త రోజువారి కూలీపని చేసుకుంటూ బీదరికంలోనివాసంగడుపుతున్నారు. ఈమె ఆరోగ్యంబాగుచేసుకునడానికిహాస్పిటల్ లో చాలాఖర్చుఅవుతున్నద ని ఇప్పటికే అప్పుచేసి హాస్పిటల్,కుచూపించామనిహాస్పిటల్,ఖర్చులకొరకైమాసోషల్,రెస్పాన్సిబిలిటీ టీమ్ ను సంప్రదించి రిక్వెస్ట్ చేయడంతొటీంసభ్యులు అనంతపురంకు వెల్లి వారిని పరామర్శించి మాసోషల్,రెస్పాన్సిబిలిటీ టీమ్ నుండి వారికీ రూ42000/-రూపాయలుఅందజేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు సంజీవ్ పరమేష్ నగేష్ ఉదయ్ మురళి భాష అశోక్ తదితరులుపాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ఇంటింటి సర్వే...

పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.




జోగులాంబగద్వాలజిల్లా అలంపురంనియోజకవర్గం ఇటి క్యాలమండలంచాగపురంగ్రామపంచాయతీ కార్యదర్శి రవిగౌడ్ ఆధ్వర్యంలోప్రజల కుతెలియజేయునది,ఏమనగా జూన్ 11-2024 నుండి జూన్ 21.2024 వరకు మిషన్ భగీరథ నల్లాలసర్వేనిర్వహించడం జరుగుతుందనీ పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్ తెలియజేశారు. కావునగ్రామప్రజలంధరూసర్వేచేసేఅధికారులకు సహకరించగలరనీ పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్ తెలియజేశారు. ఇంటి వద్ద ఉన్నవ్యక్తులు కుటుంబ యజమాని ఆధార్ కార్డు మరియు ఫోన్,నెంబర్,నుఅధికారులకు చూపించగలరనీ పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్ గ్రామ ప్రజలకు తెలియజేశారు.

# గురుకుల, ఏఈఈ అభ్యర్థులకు ఎన్ఎస్‌యూఐ కీలక హామీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల పనితీరుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ బీఆర్ఎస్‌పై మండిపడ్డారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలోనే బీఆర్ఎస్ పార్టీ స్పోక్స్ పర్సన్ క్రిషాంక్ ఓయూ ఫేక్ జీవో సృష్టించారని గుర్తుచేశారు. జీవోపై చర్చకు సిద్ధమని బహిరంగ సవాల్ విసిరితే స్పందించ లేదన్నారు. అలాగే టీఎస్ టు టీజీ లోగో మార్చడం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పు కోసం కాంగ్రెస్ పార్టీ వేల కోట్ల రూపాయలు వృధా చేస్తుందని బీఆర్ఎస్ ఫేక్ కాపీని క్రియేట్ చేశారని వెల్లడించారు. ముఖ్యమంత్రిని బ్యాడ్ చేసి చూపించడం కోసం ఫేక్ క్రియేట్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ సర్కార్‌పై ఆరోపణలు కాదు, ఆధారాలు చూపిస్తే క్షమాపణ చెప్పడానికి నేను సిద్ధమని సవాల్ చేశారు. లేదంటే సీఎం రేవంత్‌కి, తెలంగాణ సమాజానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. పింక్ మీడియా తప్పుడు వార్తలు ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు. సీఎంపై చేస్తున్న ఆరోపణలు నిజమని నిరూపిస్తే బహిరంగ క్షమాపణ చెప్పడానికి తాను సిద్ధమన్నారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేస్తున్న ప్రచారం అబద్దమైతే ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. వీరు ప్రభుత్వంపై పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు కొన్ని యూట్యూబ్ ఛానల్స్ పెట్టి తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని ఫైర్ అయ్యారు. మరోవైపు తప్పుడు పత్రాలు సృష్టించి బీఆర్ఎస్ అఫీషియల్ అకౌంట్స్ లలో పెట్టి నిజమని నమ్మిస్తున్నారని, ప్రభుత్వం తప్పు చేస్తే విమర్శించండి. తప్పుడు ప్రచారాలు చేయకండని సూచించారు.పదిహేను రోజుల్లో మీ సమస్య పరిష్కరిస్తాంగురుకుల, ఏఈఈ అభ్యర్థులు ఆందోళన పడకండని చెప్పారు. కొందరు రాజకీయ లబ్ధి కోసం విద్యార్థులను, నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని, విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా తన దగ్గరికి వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తాని హామీ ఇచ్చారు. పదిహేను రోజుల్లో మీ సమస్య పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ఒక్కొక్కటి సరి చేస్తున్నామని, ఒక్క ఇబ్బంది కలగకుండా గ్రూప్ 1 పరీక్ష నిర్వహించామని గుర్తుచేశారు. నీట్‌పై హైదారాబాద్ వేదికగా నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ స్పష్టం చేశారు.

**నీట్ 2024 పరీక్ష పునఃనిర్వహించాలి**

నీట్ ఫలితాల్లో అవక తవకలపై దర్యాప్తు చేయడానికి ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు.67 మందికి 720/720 వచ్చాయి.పలువురు 718, 719మార్కులు పొందారు.ం4,-1 మార్కుల విధానంలో ఇది సాధ్యం కాదు.కావున నీట్ యూజి 2024 పరీక్షలో అవకతల ఆరోపణలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి విచారణ జరపాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు.అవకతల ఆరోపణలు నిజమని తేలితే, 2024 నీట్ యుజి పరీక్షను పునః నిర్వహించాలని విద్యార్థులకు తగిన న్యాయం చెయ్యాలని అయన అన్నారు.



## ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ఫలితాలను రాబట్టాలి

### ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్

ప్రజా గొంతుక జూన్ 12 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

నేడు దేవరకొండ పట్టణంలోని తన నివాసంలో కస్తూర్బా,మోడల్ స్కూల్ ఎం ఈ ఓ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ల ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాఠశాల మరియు కళాశాలలో విద్యుత్, టాయిలెట్లు,ప్రహరీ గోడ నిర్మాణం తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కొరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.\nరాష్ట్రంలో వెలాదిగా మూతపడిన ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పూర్వ వైభవం తీసుకురావడం జరుగుతున్నారు.\nవిద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు.ల ప్రతి బాలికల పాఠశాల మరియు కళాశాలల వద్ద ఇవ్ టీజింగ్,అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారికి అదేశించి,అట్టి పరిసర ప్రాంతాలలో తన సొంత నిధుల నుంచి సి సి కెమెరాలు ఏర్పాటు చేయిస్తానాని హామీ ఇచ్చారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం యొక్క సర్వసభ్య సమావేశం సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన 12/06/2024 బుధవారం రోజున ఉదయం 11 గంటలకు జరుపబడును..కావున సంఘ సభ్యులు సకాలంలో విచ్చేసి సర్వసభ్య సమావేశమును విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## భారీగా టేకు కలప పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం వద్దిపేట అటవీ ప్రాంతం నుండి భారీగా టేకు కలప దుంగలను తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో మంగళవారం తెల్లవారుజామున చర్ల శివారు ప్రాంతంలో కాపు కాసిన ఫారెస్ట్ అధికారులు . కలపలోడుతో వస్తున్న బెంజ్ టిప్పర్ను ఆపి తనిఖీ చేయగా అందులో వివిధ సైజుల్లో ఉన్న టేకు దుంగలను గుర్తించిన అధికారులు కలప తరలిస్తున్న టిప్పర్ ను భద్రాచలం హెడ్ క్వార్టర్ లో ఉన్న కలప డిపోకు తరలించి కలప విలువను అంచనా వేస్తున్నారు.మొత్తం పట్టుకున్న టేకు కలప విలువ సుమారు 6 లక్షలు ఉంటుందని చర్ల మండల ఫారెస్ట్ అధికారి ఉపేందర్ వెల్లడించారు.

## ఇలా కూడా వాడొచ్చా



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి // చర్ల //

చర్ల మండలం గోరుకొండ గ్రామానికి చెందిన సోడి ఉంగయ్య ఒక కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు ఏదైనా వస్తువు పాడైపోతే సహజంగా ఇనుపకొట్లలో వేస్తూ ఉంటాం కానీ ఎక్కడో మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఉండే సోడి ఉంగయ్య మాత్రం ఇంట్లో వాడుకునే టాటా స్కై యాంటీనా పాడైపోయింది. ఆ వస్తువును వృధా చేయకుండా ఇప్పబద్ధలను ఏంటి నా గిన్నెలో పోసి ఆరబెట్టి దీనిని ఇలా కూడా వాడవచ్చు అని అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు.

## బోరు రిపేర్ చేయించిన కాలనీ వాసులు



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం పదవ వార్డులో గత నాలుగు సంవత్సరాల క్రితం బోరు వెయ్యగా ప్రజల విజ్ఞప్తి మేరకు గత నాలుగు నెలల క్రితంబోరు కొత్తగా వెసి ప్రారంభించగా ప్రారంభం రోజు ఒక గంట మాత్రమే పని చేసిన బోరు ఆ తర్వాత పాడైపోయింది దాంతో కాలనీవాసులు వేసవి కాలం నీటి ఎద్దడి బాగా ఉందని ఈ బోరును రిపేర్ చేయించాలని అనేకసార్లు పురపాలక సంఘం అధికారులకు చెప్పిన వారు పట్టించు కోక పోవడంతో కాలనీ వాసులు మెకానిక్ తో మాట్లాడి స్థానికుల సహకారంతో పాడైపోయిన బోర్ ను రిపేర్ చేయించి నేటి సౌకర్యాన్ని పునరుద్ధరించారు పురపాలక సంఘ అధికారులు పట్టించు కోకున్న స్పందించి బోరు రిపేర్ చేయించినందుకు స్థానిక నాయకులకు బాపురపు నర్సయ్య,మహ్మద్ ఇంత్యాజ్,కాలనీ వాసన కృతజ్ఞతలు చెప్పారు ఈ కార్యక్రమంలో బత్తిని నాగరాజ్,బొద్దుల శివ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### కనుబుద్ది దేవా



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం మాజీ అధ్యక్షులు కనుబుద్ది దేవా అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల, పాల్వంచ, ఇల్లందు ప్రభుత్వాసుపత్రులకు డయాలసిస్ యూనిట్లు మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మూడు హాస్పిటల్స్ కి కలిపి 15 డయాలసిస్ యూనిట్లు ఏర్పాటు చేస్తూ తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఉత్తర్వులు విడుదల చేసిందని, గత ప్రభుత్వ హయాంలో, గడిచిన 10 ఏళ్లలో ఉమ్మడ ఖమ్మం జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన ప్రశంసించారు. అదేవిధంగా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి దుమ్ముగూడెం మండలానికి కూడా డయాలసిస్ కేంద్రం వచ్చేలా తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్యకి జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు అందరికీ ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ కాలంలో నల్లమలకి అలా వెళ్లి వస్తే ఆ ఆనందమే వేరు..!




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నల్లమల అంటేనే అడవులకు పుట్టినిల్లు, నల్లమల కొండలు, అడవులు ఆధ్యాత్మిక క్షేత్రాలకే కాదు... పర్యాటక ప్రాంతం కూడా. నల్లమల హిల్స్ ఎన్నో అద్భుతాలకు నిలయం.వర్షాకాలంలో నల్లమలను సందర్శిస్తే ఎన్నో మధురానుభూతులను సొంతం చేసుకోవచ్చు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే మార్గంలో ఎన్నో అందమైన దృశ్యాలు ఆకట్టుకుంటాయి. పచ్చని పర్వతాలు, లోయలు, దట్టమైన అటవీ ప్రాంతాలు మంత్రముగ్ధులను చేస్తాయి. ఇక్కడ ట్రెక్కింగ్, క్యాంపింగ్, హైకింగ్ యాక్టివిటీస్లో పాల్గొనవచ్చు. వీకెండ్లో విశ్రాంతి తీసుకోవడానికి అనువైన ప్రదేశం. ఇండియాలోనే అతి పెద్ద టైగర్ రిజర్వ్ ప్రాంతం ఇక్కడ ఉంది. సుమారు 3,568 చ.కి.మీ.ల విస్తీర్ణంలో ఉంటుంది. ఈ ప్రాంతాన్ని చుట్టిరావడం అంటే కచ్చితంగా సాహసం చేయడమే. శాంచురి లోపల ఎన్నో రకాల వృక్షాలు, వెదురు మొక్కలు వంటివి. చూడొచ్చు. వివిధ రకాల జంతువులను అంటే పులులు, చిరుతలు, హైనాలు, అడవి . పిల్లులు, ఎలుగులు, లేళ్ళ, దుప్పులు వంటివి చూడొచ్చు. శ్రీశైలం సమీపాన నీటి మడుగులో వివిధ రకాల మొసళ్లు ఉంటాయి.

## ఫీజుల నియంత్రణ చట్టం ఏర్పాటు చేయాలి

### అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి- ఎస్ఎఫ్ఐ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఫీజుల నియంత్రణ చట్టం ఏర్పాటు చేయాలని,అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో అర్డిఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె శివకుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ లేక ప్రైవేట్ పాఠశాలలు వారికీ నచ్చినట్టు ఫీజులను పెంచుకొని ఎల్కేజీ, యుకేజీ విద్యార్థికి 10వేల నుండి 20వేల వరకు వసూలు చేస్తున్నారు. కావున ఫీజుల నియంత్రణ చట్టం ఉంటే అధిక ఫీజుల దోపిడీ ఉండదు కనుక ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు, అదేవిధంగా అక్రమంగా పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ అమ్ముతూ విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు,చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని అన్ని ప్రైవేట్ పాఠశాలలో ఒక్కో విద్యార్థి పాఠ్య పుస్తకాలకు 10వేల వరకు వసూలు చేస్తూ పేద విద్యార్థులను దోపిడీ చేస్తున్నాయి అని అన్నారు, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ఈ ప్రైవేట్ పాఠశాలల పై తక్షణమే చర్యలు తీసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు దాసరి ప్రకాష్, మండల నాయకులు దోనూరి శ్రవణ్, నత్తి నరేష్,అజెందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఋతుస్రావం కప్ లపై మహిళలకు అవగాహన,పంపిణీ.






ప్రజాగొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం మహిళల ఆరోగ్య సంరక్షణకు అమెజాన్ సంస్థ సహకారంతో బాల వికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఋతుస్రావం కప్ లపై మహిళలకు అవగాహన కల్పించి ఋతుస్రావం కప్ లను పంపిణీ చేశారు.ఋతుస్రావం కప్ ల ఉపయోగం వ్యక్తిగత పరిశుభ్రత పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి ప్రాజెక్టు కోఆర్డినేటర్ ధోవారి వసంత హాజరై మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సంరక్షణకు ఋతుస్రావం కప్ లను ఉపయోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె మహిళలకు సూచించారు. మానవ మనుగడను శాసించే పవిత్రమైన ఓ సహజ ప్రక్రియ ఋతుస్రావం అని అన్నారు. మహిళలు బాగుంటేనే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందని ఆమె తెలిపారు. మహిళలు నెలసరి సమయంలో ప్యాడ్స్ ఉపయోగించడం వల్ల క్యాన్సర్ తో పాటు వివిధ రకాల వ్యాధులు సోకే అవకాశం ఉంటుందన్నారు.ఇవి భూమిలో కరగడానికి అనేక సంవత్సరాలు పడుతుందని అలా కాకుండా వాటిని కాల్చితే పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. నెలసరి ప్యాడ్స్ ఉపయోగించడం ద్వారా మహిళల ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి ప్రమాదం అని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఋతుస్రావ సంబంధమైన అలవాట్లను మార్చుకోవాలన్నారు. ఋతుస్రావం కప్ లు ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు.ఇవి మహిళల ఆరోగ్యానికి ఎంతో సురక్షితమని నెల నెల పాడ్స్ కొనవలసిన అవసరం ఉండదన్నారు. వీటిని ఉపయోగించడం వల్ల మహిళల ఆరోగ్యం డబ్బు పర్యావరణ పరిరక్షణ సౌకర్యం ఈ నాలుగు అంశాలను దృష్టిలో ఉంచుకొని వీటిని ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. అనంతరం 150 మంది మహిళలకు ఋతుస్రావం కప్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బాల వికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన,కెవికె శాస్త్రవేత్త ప్రశాంతి, బాల వికాస కోఆర్డినేటర్లు కే సుమలత ఏ స్వాతి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన బీజేపీ జిల్లా నాయకులు



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల మాజీ సర్పంచ్, బీజేపీ జిల్లా నాయకులు డాక్టర్ జానకిరామ్ చౌహన్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డిని హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో తిరుగులేని మెజారిటీతో అఖండ విజయం సాధించిన శుభ సందర్బంగా పుష్పగుచంతో శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా జానకిరామ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో మిమ్మల్ని బీజేపీ పార్టీ కార్యకర్తలు అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి అహర్నిశలు కృషి చేశామని అన్నారు.ముఖ్యంగా వికారాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని అన్నారు.గత ప్రభుత్వం వికారాబాద్ జిల్లాను ఏర్పాటు చేసింది కానీ ఏ మాత్రం అభివృద్ధి చేయలేరాని సూచించారు.కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వ హాయంలో మీరు ఎంపిగా గెలిచిన జిల్లా ప్రజలకు తగిన న్యాయం చేయాలని తెలిపారు.మీ ఆధ్వర్యంలో జిల్లాకు మరింతగా కేంద్రం నుంచి నిధులు తీసుకోని వచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని బీజేపీ జిల్లా,కుల్కచర్ల మండల శాఖ తరుపున మనస్ఫూర్తిగా కోరినారు.

## మాభూమికి పట్టా పాస్ బుక్కులు ఇవ్వండి



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం,చిన్నరాంచర్ల, గ్రామానికి చెందిన రామగల్ల (గందమల్ల) విమలమ్మ, సోమవారం రోజున పట్టా పాస్ బుక్ లకు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోగా మంగళవారం రోజున బచ్చన్నపేట మండల స్థానిక తహసిల్దార్ విశాలక్షి నీ కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 74 సం?ల నుండి పట్టా, కాస్తు కలిగి ఉండి, చిన్నరాంచర్ల గ్రామ శివారులో 5-16 గుంటల భూమిని వదిలి మేము కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు వలస పోయి, అక్కడే జీవనోపాధి చేసుకుంటూ జీవించినాము. మా పట్టాదారు, భర్త రామగల్ల లక్ష్మయ్య, ఆగయ్య అనే వ్యక్తి 2006 సంవత్సరంలో మరణించినాడు. 5-16 గుంటల భూమి వేరే వ్యక్తుల పట్టా అయి ఉన్నందువల్ల దానిని పరిశీలించి మా భూమి మాకు ఇప్పించగలరని తహసిల్దార్ విశాలక్షి నీ కోరారు.

# నల్లగొండ జైల్లో తెలంగాణ నినాదాలు మోగించిన వలిగొండ ఉద్యమకారుడు

వలిగొండ జూన్ 12 ప్రజా గొంతుక ప్రతినిధి



పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదాన్ని. నిజం చేస్తూ తెలంగాణ రాష్ట్ర పోరాటంలో ముందుండి పోరాడిన ఉద్యమ యోధుడు ఆనాడు సమైక్య పోలీసులను ఎదిరించి అనేకసార్లు లాటి చార్జీలు భాష్పవాయువు పోలీసుల లాఠీ దెబ్బలకు ఎదురు నిలిచి సవాలు చేస్తూ నల్లగొండ జిల్లా జైల్లో తెలంగాణ రాష్ట్రం కోసం 28 రోజులు జైలు జీవితం గడిపిన వలిగొండ ఉద్యమకారుడు ఉద్యమ యోధుడు సంఘశెట్టి క్రిస్టఫర్. చరిత్ర లోకి వెళితే ఆయన వలిగొండలో తెలంగాణ ఉద్యమ నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ తో కలిసి తెలంగాణ నినాదాన్ని మండల వ్యాప్తంగా విస్తరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని. ఆనాటి సమైక్య పోలీసులకు చుక్కలు చూపించి నినాదాన్ని మోగించిన ఉద్యమ సాధకులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఒకానొక దశలో ఆనాటి సమైక్య పాలకులు ఎట్టి పరిస్థితిలో క్రిస్టఫర్.లాంటి వ్యక్తులను. కట్టడి చేయకపోతే ఉద్యమం ఆగదంటూ ఆలోచన చేసిన సమైక్య పోలీసులు ఆనాడు అతనిపై కుట్ర కేసు బనాయించి నల్లగొండ. జైల్లో నిర్బంధించడం జరిగింది అదే రోజు నకరికల్ ప్రస్తుత శాసనసభ్యులు వేముల వీరేశం డాక్టర్ చెరుకు సుధాకర్ తో కలిసి. నల్లగొండ జిల్లా జైల్లో 28 రోజులు తెలంగాణ రాష్ట్రం కోసం జైలు జీవితాన్ని గడపవలసి వచ్చిందిహైదరాబాదులో సకలజనుల సమ్మె ఉండగా ఒకరోజు ముందే క్రిస్టఫర్.ను. బైండోవర్. చేయడం జరిగింది వలిగొండ పోలీస్ స్టేషన్లో. అయినా బైండోవర్లు నన్ను ఏమి చేయలేవని ఒక రోజు ముందే బస్సులో హైదరాబాద్కు చేరుకొని అశోక్ నగర్ చౌరస్తా దగ్గర భారీ కేట్లు తొలగిస్తున్న సమయంలో అకస్మాత్తుగా స్పెషల్ పోలీస్ మీద పడి విపరీతంగా కొడుతున్న. సమయంలో అతను చెయ్యి విరగడం జరిగింది అయినా మొక్కవోని ధైర్యంతో వలిగొండకు వచ్చి భూపాల్ రెడ్డి డాక్టర్ దగ్గర వచ్చి. చెయ్యికి వైద్యం చేయించుకోవడం జరిగింది. మరుసటి రోజు అన్ని దినపత్రికలలో నమస్తే తెలంగాణ దినపత్రికల్లో అప్పటి ఎమ్మెల్యే హరీష్ రావుతో సహా కోదండరామతో కలసి క్రిష్టపరును పోలీసులు కొట్టిన ఫోటో వైరల్ అయింది ఆ ఫోటో నేటికీ చెరపని జ్ఞాపకం గా మిగిలిపోయింది ఒకానొక దశలో జైలులో క్రిస్టఫర్ బాధపడుతుంటే. ప్రస్తుత నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్న క్రిస్టఫర్ ను దగ్గర తీసుకొని. అన్నా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జైలు జీవితం గడుపుతున్నాము అంటే అదొక చరిత్ర మనకు దొరికింది సంతోషించాలి అవసరమైతే తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అయినా ఇద్దామని కిష్టపరుకుఆనాడు జైల్లో ప్రస్తుతం ఎమ్మెల్యే వేముల వీరేశం చెప్పిన మాటలు. ఆనాడు జైలులో ఉన్నప్పుడు కీర్తిశేషులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొనపూరి. రాములు క్రిస్టఫర్. ను చూడడానికి రెండుసార్లు మూలాఖత్.కు. వచ్చి పలకరించి ధైర్యం చెప్పడం. జరిగింది.. తెలంగాణ రాష్ట్రం కోసం అవసరమైతే ప్రాణాలు ఇవ్వడానికి కూడా వెనకాడని క్రిష్టఫర్ చరిత్ర మరువలేనిది ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించి .ఝార?ండ్ రాష్ట్రంలో ఉద్యమకారులను గౌరవిస్తున్నట్టుగానే మన రాష్ట్రంలో కూడా ఉద్యమకారులను గౌరవించాలని ఉద్యమకారులు డిమాండ్ చేస్తున్నారు



# ప్రజా గొంతుక ప్రత్యేక కథనంతో కదిలిన డి డబ్ల్యూ ఓ....

## కోడిగుడ్లను పరిశీలిస్తున్న డి డబ్ల్యు ఓ.

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట్ట/ అంగన్వాడీ సెంటర్లో కుళ్ళిన కోడిగుడ్డు తిని అస్వస్థకు గురైన చిన్నారి.. ఈ విషయంపై స్పందించిన డిడబ్ల్యూఓ జే.జయంతి. హుటాహుటిన మంగళవారం మల్కపేట అంగన్వాడి సెంటర్1ь2 లను తనకి రికార్డులను ఆన్లైన్ హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా మల్కపేట అంగన్వాడి సెంటర్ టీచర్ సరస్వతి, నీరజ లను మెమోలు జారీ చేస్తున్నామని అన్నారు. ఇకపై ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా సి డబ్ల్యూ రమాదేవి బొమ్మకుర్ సెక్టార్ సూపర్వైజర్ సుమతి నర్మెట సెక్టార్ సూపర్వైజర్ సునీత జనగామ అర్బన్ సూపర్వైజర్ పూర్ణిమ పాల్గొన్నారు.

# అధికారుల పాలన వద్దు ప్రజాపాలన ముద్దు

## /తెలంగాణరాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్రంలోని పురపాలక సంఘాల్లో అధికారుల పాలన పోవాలి ప్రజాపాలన రావాలని లక్ష్యంతో ముందుకు వెళ్లాలని తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రభుత్వాన్ని కోరారు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ కార్యవర్గ సమావేశం మంగళవారం హిమాయత్ నగర్ చాంబర్స్ కార్యాలయంలో జరిగింది ఈ సమావేశంలో రాష్ట్రంలో మున్సిపల్ చైర్మన్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2019 చట్టాన్ని తీసుకొచ్చి పురపాలక సంఘాల కౌన్సిల్స్ ను నిర్వీర్యం చేసిందని, అధికారలన్నీ అధికారులకు అప్పగించి పాలకవర్గాలను పూర్తిస్థాయిలో నిరుపయోగంగా మార్చింది అన్నారు దీనితో కౌన్సిల్ ఉనికినే ప్రశ్నార్థకంగా మారిందని ఇదేవిధంగా కొనసాగితే మున్సిపల్ కౌన్సిల్స్ ను కేవలం నామినేట్ చేసుకోవడం ఉత్తమ మార్గం అవుతుందన్నారు కేంద్రంలోని రాజీవ్ గాంధీ పీవీ నరసింహారావు ఇందిరమ్మ రాజ్యం రావాలని స్థానిక సంస్థల బలోపేతం చేయాలని 73,74 రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి స్థానిక సంస్థలకు అన్ని అధికారులు కల్పిస్తే దేశంలో ఎక్కడా లేనివిధంగాకేసీఆర్ సర్కార్ మున్సిపల్ పురపాలక సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేసి అధికారులకు అధికారులనుబదిలాయించిందన్నారు తెలంగాణ రాష్ట్రంలో పురపాలక 2019 చట్టాన్ని సవరించి అధికారాలను మున్సిపల్ కౌన్సిల్ కు సిడిఎంఎ కు అప్పగించాలని దేశంలో ఇతర రాష్ట్రాల ఉన్న విధానంగానే మున్సిపల్ కౌన్సిల్ కి అధికారాలు కొనసాగించాలని ఆయన కోరారు పురపాలక సంఘాల చైర్మన్ లకు నేరుగా ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అన్ని అధికారాలు అప్పగించాలని వెన్ రెడ్డి రాజు కోరారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చైర్మన్లలో ఒక మంచి ఉత్సాహం ఒరవడి నెలకొందని చట్టంలో మార్పులు తీసుకొస్తారని కౌన్సిల్ బలపడతాయని, పారదర్శకంగా పనిచేసేందుకు మరిన్ని సవరణలు జోడించాలని కూడా చైర్మన్లు అభిప్రాయపడుతున్నట్టు ఆయన పేర్కొన్నారు రాష్ట్రంలో కలెక్టర్లకు, ఎడిషనల్, కలెక్టర్లకు, కమీషనర్లకు అధికారాలు ఇవ్వడంతో కౌన్సిల్ ప్రమేయం లేకుండానే రాష్ట్రవ్యాప్తంగా పురపాలక సంఘాల డబ్బులను ఇష్టను రీతిలో వారు కేటాయిస్తూ పాలకవర్గాల ప్రమేయం సంబంధం లేకుండా వ్యవహరిస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికే స్థానిక సంస్థలకే పెద్ద అవరోధంగా ఆయన అభిప్రాయపడ్డారు అన్ని పురపాలక సంఘాల్లో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని సిబ్బంది లేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు 2019 చట్టాన్ని సవరించకపోతే పురపాలక సంఘాలు ఉనికి ప్రశ్నార్థకంగా మారి ఎన్నికలు నిర్వహించకంటే నామినేట్ చేసి ముందుకు వెళ్లడం శ్రేయస్కరం అవుతుందన్నారు అన్ని రంగాల్లో అపారమైనటువంటి అనుభవం ఉన్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పురపాలక సంఘాలను గాడిలో పెట్టి వ్యవస్థను మరింత బలంగా తీర్చిదిద్దాలని పట్టణాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు బాటలు వేయాలని ఆయన కోరారురాష్ట్రంలో పట్టణీకరణ జరుగుతుందని 50 శాతానికి పైగా జనాభా పట్టణాల్లోనే నివాసం ఉంటున్నారు అన్నారు 50 శాతానికి పైగా ఉన్న జనాభాకు సేవలు అందిస్తూ పురపాలక కౌన్సిల్స్ చైర్మన్లు అనేక ఇబ్బందులు పడుతున్న గత ప్రభుత్వం వ్యవస్థను చిన్నభిన్నం చేసి తన జేబు సంస్థగా మార్చిందన్నారు గత ప్రభుత్వం చేసినటువంటి తప్పులను సరిచేసి పురపాలక సంఘాలను గాడిలో పెట్టేందుకు ప్రజాస్వామ్యత పాలకవర్గాలను కొనసాగించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి తమ సమస్యలన్నింటినీ విన్నవించాలని చాంబర్ సమావేశం నిర్ణయించింది ఇటీవలి పార్లమెంటు ఎన్నికల్లో గణనీయమైన ఫలితాలు సాధించిన రేవంత్ రెడ్డికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది . మున్సిపాలిటీల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ చైర్మన్ శ్రీమతి చిగుళ్లపల్లి మంజుల, బి.ఎస్.కేశవ్, కొప్పుల ఈశ్వర్, నేతి రాజమౌళి, అల్లంపల్లినరసింహ, వై సుధ హేమేంద్ర, కప్పరి స్రవంతి, సి స్వప్న, తదితర ప్రతినిధులు హాజరు కావడం జరిగింది.

# ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం...



ప్రజా గొంతుక న్యూస్//నర్మెట్ట

యాదాద్రి జిల్లా, నారాయణపూర్ కు చెందిన ఫోటోగ్రాఫర్ లింగస్వా మి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని నర్మెట మండలం అధ్యక్షులు వలబోజు రమేష్ ఆధ్వర్యంలో నర్మెట మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుటుంబ భరోసా ఇన్చార్జి వలబోజు శ్రీనివాస్ గారు జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపగోని శ్రీనివాస్ నర్మెట మండల ఉపాధ్యక్షుడు గుండేడి రామచంద్ర గారు. బోడికే వినోద్ కుమార్ గారు. కుటుంబ భరోసా ఇంచార్జ్ గొలుసుల కరుణాకర్ గారు కొంపెల్లి భాస్కర్ ఫోటోగ్రాఫర్ సభ్యులు.. కంతి చరణ్ హు కుమరు గోల్కొండ అనిల్,గోల్కొండ లక్ష్మణ్, రాజు, అరుణ్,రాకేష్,. సంతోష్ పాల్గొన్నారు.

# నూట ఒక్క కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్న శ్యాంసుందర్ ముదిరాజ్

## /దేశ రాజకీయాల్లోనూ చంద్రబాబుది కీలక పాత్ర శ్యాంసుందర్ ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలోని శ్రీ ఆంధోళ్ మైసమ్మ దేవాలయంలో నారా చంద్రబాబు నాయుడు వీరాభిమాని దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా విజయం సాధించి నాల్గవ సారి ముఖ్యమంత్రి అవుతున్న నేపథ్యంలో శ్యాంసుందర్ శ్రీ ఆంధోళ్ మైసమ్మ దేవాలయంలో నూటక కొబ్బరికాయలు కొట్టి మొక్కును చెల్లించుకున్నారు ఈ సందర్భంగా దేవాలయం లో అర్చకులచే నారా చంద్రబాబు నాయుడి కుటుంబ పేరు మీద అర్చన చెయ్యించడం జరిగింది. అనంతరం శ్యాంసుందర్ మాట్లాడుతూ ముందుగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు దేశాన్ని పాలించే వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు కావడం తెలుగుప్రజలకు చాలా అభినందనీయం అని కోనియడారు అదేవిధంగా రెండు తెలుగు రాష్ట్రల ముఖ్యమంత్రులు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆ మైసమ్మ తల్లిని ముక్కకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నారా నందమూరి అభిమానులు దేప నాగేష్,మునుకుంట్ల నర్సింహ్మా,బుర్ర ముత్యాలు,పబ్బు శ్రీనివాస్,యండి సాదిక్, ముదిగొండ రమేష్,సిల్వేరు బిక్షపతి,ముదిగొండ వేంకటేష్,రాచర్ల ఈశ్వర్,దౌడి లింగస్వామి,సత్యబోయిన మల్లేష్, గుండ్ల లింగస్వామి,చందుపట్ల సాయి నేత,శ్రీను,తదితరులు పాల్గొన్నారు

# మన ఊరి పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మన గ్రామంలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని బడిబాట కార్యక్రమంలో భాగంగా పనికర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కొమురవెల్లి వెంకటేశ్వర్లు, పి శ్రీధర్ లు గ్రామంలో విద్యార్థిని ,విద్యార్థులతో, ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులను కలిసి మీ పిల్లలను చదివిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు . ప్రభుత్వ పాఠశాలలో విద్యాను బోధించే ఉపాధ్యాయులు ప్రభుత్వ శిక్షణ పొంది ఉన్నారని వారి బోధన సక్రమంగా ఉంటుందని ప్రభుత్వం మే పాఠ్య పుస్తకాలు, పాఠశాల దుస్తులు, అందిస్తూ అల్పాహారం ,మధ్యాహ్న భోజనం ,కూడా అందిస్తుందని ఇలాంటి అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు అందిస్తున్నాయని వేలకు వేలు డబ్బులు పోసి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుకుంటూ పిల్లలను చదివించడం కోసం ప్రవేటు పాఠశాలలకు పంపుతున్నారని ,అలాంటి అవసరం లేదని మీ పిల్లలను మన ఊరి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారి బాధ్యత మాదేనని తల్లిదండ్రులకు వివరించారు

# సమన్వయంతో విధులను నిర్వర్తించాలి.!

## సర్వసభ సమావేశంలో పాల్గొన్న జడ్పిటిసి తాంద్ర విశాల వెల్లడి



ప్రజాగొంతుక /షాద్ నగర్

జిల్లా స్థాయి సర్వసభ సమావేశాలలో కేశంపేట్ మండల జడ్పిటిసి తాంద్ర విశాల పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...మైనింగ్ లైసెన్స్ ఓనర్స్ రూల్స్ పాటించే విధంగా చూడాలని, మైనింగ్ పూర్తి అయిన ప్రదేశాల్లో తగు సేఫ్టీ పరికరాలు ఉండే విధంగా చూడాలని, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ సమయపాలన వంటి అంశాలపై, అలాగే ఆర్టీసీ బస్సుల కొరత సమస్య పైన, ప్రభుత్వ పాఠశాలలు పునప్రారంభం అవుతున్న సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫాం, నాణ్యమైన భోజనం ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, అంగన్వాడి కేంద్రాల్లో వర్షాకాలం సందర్భంగా పరిశుభ్రత పాటించి పిల్లల ఆరోగ్యానికి సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.విద్యుత్ శాఖ సంబంధించి వర్షాకాలంలో తీసుకోవలసిన చర్యలు మరియు జాగ్రత్తల గురించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# బహుళ అంతస్తుల నిర్మాణాలను నిలిపివేయాలి

## ఏఎస్పి, ఏవిఎస్పీ డిమాండ్

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



మండల కేంద్రమైన లక్ష్మీనగరం నుండి ములకపాడు ప్రధాన రహదారికి ఇరువైపులా ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తులను నిలిపివేయాలని, పంచాయతీ శాఖ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, బహుళ అంతస్తులు నిర్మించే యజమానులకు కొమ్ముకాస్తున్నారని ఏ ఎస్ పి, ఏవీఎస్పీ డివిజన్ అధ్యక్షులు సోందే మల్లు దొర ఆరోపించారు. మంగళవారం చిన్న నల్లబల్లి గ్రామంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో సోందే మల్లు దొర మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తులకు ఇసుక, మట్టి, అక్రమంగా తోలుతున్నారని, ఈ అక్రమ తోలకాలను అరికట్టే విషయంలో కూడా రెవెన్యూ శాఖ పూర్తిగా విఫలమైందని, వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని ఆరోపించారు. ఏజెన్సీ గ్రామాలలో 1/70 చట్టానికి విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్థులపై, అందుకు సహకరిస్తున్న రెవెన్యూ పంచాయతీ అధికారులపై త్వరలోనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. పాయం రాములు, వీరయ్య, వెంకటేశ్వరరావు, కల్లూరు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అచ్చంపేటలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ..

## అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి

## ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



లోక్ సభ ఎన్నికలలో నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ మల్లురవి గెలుపొందడంతో నేడు బుధవారం అచ్చంపేటలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. విజయోత్సవ ర్యాలీ కి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్, గద్వాల జడ్పీ చైర్పర్సన్ సరితా తిరుపతయ్యలు పాల్గొంటున్నారని అయన తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మల్లురవి విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు.

# హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



మధిర మండలం వంగవీడు గ్రామ అభివృద్ధికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మధిర మండలం వంగవీడు అడ్డరోడ్డు నుండి వంగవీటి గ్రామం మీదుగా( మోటమర్రి) రాయన్నపేట వరకు ఐదు కిలోమీటర్లు బీటీ రోడ్డు మరియు నది పై న బ్రిడ్జి నిర్మాణం కొరకు 30 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయగా అట్టి పనుల శంకుస్థాపన కొరకు స్థలాన్ని పరిశీలించిన మధిర ఆర్ అండ్ బి అధికారులు మరియు మధిర మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మాజీ ఎంపీటీసీ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు ఓబుల లక్ష్మారెడ్డి నాగిరెడ్డి భూక్య రాంబాబు సిద్ధి పోగు ప్రసాద్ సైదా తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబానికి చేయూత

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

తాట్లవాయి జిల్లా పరిషత్ స్కూల్ 2008 బ్యాచ్ లో వస్తాపూర్ గ్రామానికి చెందిన కళ్యాణి భర్త ప్రమాదం లో చనిపోగా ఆ బ్యాచ్ కు చెందిన బాయ్స్ విద్యార్థులు మరియు బద్ది రవీందర్ సార్ వారి వంతు సహాయం గా ఈరోజు 27000 వేళ రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఇవ్వడం జరిగింది

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు





మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు వైరాపట్టణానికి చెందిన కూరగాయల దిలీప్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు కూరగాయల రవి - చంద్రావతి జ్ఞాపకార్థం ఈరోజు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి అన్నదానం చేసిన దిలీప్ కి ప్రత్యేక ధన్యవాదాలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో వారి శ్రేయోభిలాషులు ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు పాల్గొన్నారు. మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ నిస్సి.

## ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటుదాం



ప్రజా గొంతుక /జూన్ 11/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

మంగళవారం ఫరూక్ నగర్ మండల పరిధిలోని ప్రతం ఎడ్యుకేషనల్ కళాశాలలో టి ఎస్ ఎస్ ఓ షాద్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ సందర్భంగా లక్ష్మీ నివాస్ గారు మాట్లాడుతూ..... సమాజంలో సమూల మార్పులు తీసుకువచ్చే శక్తి విద్యార్థులో ఉంటుందని అన్నారు. ప్రజలు, యువత సామాజిక స్పృహను అలవార్చుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రజలంతా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. చెట్లు లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, కాలుష్యం మానవ జీవన ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారుతాయన్నారు. కాలుష్యాన్ని తరిమికొట్టాలంటే ప్రతి ఇంటి ఆవరణలో, వ్యవసాయ పొలాలలో మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకులు సుదర్శన్. టీఎస్ ఎస్ ఓ నాయకులు రాహుల్ శ్రీనివాస్ అఖిలేష్ వినయ్ వంశీ అఖిలేష్ విజయ్ రమేష్ సతీష్ నితీష్ సుజిత్ హర్షవర్ధన్ రిషికేష్ సాయి నరేష్ అజయ్ కుమార్ నాగరాజ్ రవితేజ నరసింహ మహేందర్ సింహాద్రి

## ఉద్యమకారుల సమ్మేళన సభను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

జూన్ 12న వైరాలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన సభను జయప్రదం చేయాలని సోమవారం కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యమకారుల సంఘం నాయకులు కే అర్జున్ రావు మాట్లాడుతూ 1969 నుంచి 2014 వరకు జరిగిన తొలి మలిదశ ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ ఉద్యమాలలో వేలాదిమంది అమరులైనారు. నెత్తిటి బలిదానాలతో ప్రత్యేక తెలంగాణ కల సాకారమైనది. దురదృష్టవశాత్తు సొంతబిడ్డల స్వార్థపూరిత పాలనతో మళ్ళీ దోపిడీకి గురైనది. బలి చేశారుఅవమానపరిచారు. తెలంగాణ మిగులు నిధులతో ఏర్పడిన తెలంగాణను ఏడు లక్షల కోట్ల అప్పుల పాలు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్ నిర్మించడానికి ఉద్యమకారులను గౌరవించడానికి తెలంగాణ రాష్ట్ర ఫలాలు అందరికీ సమానంగా అందించాలని ఆకాంక్షిస్తూ జూన్ 12న వైరాలో రింగ్ రోడ్డు సెంటర్లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర ప్రసాదు ఎల్లదండి బాబు ఎర్రమల కోటిరెడ్డి పోటు మధు, పెద్దప్రోలు లక్ష్మయ్య, పూర్ణకంటి రామారావు ఎదునూరి సీతారాములు మోదుగు రాజు కన్నెగంటి నాగేశ్వరావుతదితరులు పాల్గొనరు.



# వరి ధాన్యం కొనుగోళ్లలో మంథని పిఏసిఎస్ టాప్...

**3.70లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరణతో సరికొత్త రికార్డు**

**అన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి...**

**మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



ప్రజా గొంతుక న్యూస్/మంథని/జూన్ 11

వరి ధాన్యం కొనుగోలులో మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం టాప్ లో నిలిచి సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అత్యధికంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించి అత్యధిక స్థాయిలో 3.70లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా మంథని సహకార సంఘం కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రబీ - 2024 సీజన్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని పరిధిలో (37) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో వరి ధాన్యం కొనుగోళ్లు జరిపినట్లు తెలిపారు. సుమారు 4300 మంది రైతుల నుంచి 3,70,831.20 లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తద్వారా సహకార సంఘం ద్వారా రూ.81.36కోట్ల వరి ధాన్యం వ్యాపారం చేశామన్నారు. రైతులను దళారుల భారి నుంచి ధగా పడకుండా కాపాడేందుకు గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే ఊరూరా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అప్పటి పౌర సరఫరాల శాఖ మాత్యులు, ప్రస్తుత ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామగ్రామానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరూ ఇప్పించి రైతుల ముంగిట్లోనే కల్లాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఈసారి పక్కా ప్రణాళిక తో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లర్లు గతంలో క్వింటాళ్ కు రెండు మూడు కిలోల ధాన్యం కోత విధించేవారని, ఈసారి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మిల్లర్లు ధాన్యంలో ఒక్క గింజ కూడా కోత విధించకుండా చూశామన్నారు. అందరిని సమన్వయం చేసుకుంటూ ఈసారి ప్రశాంతంగా కొనుగోళ్లు జరిపామన్నారు. సంఘం పరిధిలో నిర్వహిస్తున్న (37) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మంథని ఏఎంసిలో 36520 క్వింటాళ్లు, గుంజపడుగు సెంటర్ ద్వారా 10970.40, పవర్ హౌస్ కాలనీ లో 15429, పుట్టపాకలో 9246.80, నాగారంలో 7895.20, విలోచవరంలో 9863.20,ఎక్లాస్ పూర్ లో 17306, ఖానాపూర్ లో 12570.80, గోపాల్ పూర్ లో 17410, నాగెపల్లిలో 18266.80, వెంకటాపూర్ లో 16816.40, లక్కేపూర్ లో 6466.40, మహబూబ్ పల్లిలో 4012.80, శ్రీరాంనగర్ లో 9607.60, గుమ్నూరులో 2261.60, అక్కేపల్లిలో 5855, మల్లెపల్లిలో 5847.80, పోతారంలో 7145.20, ఆరెందలో 12000, అడవిసోమన్ పల్లి లో 10084.40, గంగాపురిలో 7351.40, గద్దలపల్లిలో 5370.40, చిన్నఓదాలలో 9930.80, బిట్టుపల్లిలో 7592, గాజులపల్లిలో 3959.60, కాకర్లపల్లిలో 9014.40, మైదుపల్లిలో 860, సిరిపురంలో 5936, నగరంపల్లిలో 5704, మల్లారంలో 7178.40, భట్టుపల్లిలో 5960.80, అంగ్లూర్ లో 9105.20, సూరయ్యపల్లిలో 6227.60, కన్నాలలో 26400, స్వర్ణపల్లిలో 11000, చిల్లపల్లిలో 5350, ఖాన్ సాయిపేట్ లో 8315.20క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. విజయవంతంగా కొనుగోళ్లు జరిగేలా సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు

దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, పౌర సరఫరాల శాఖ డిఎం, డిసిఎస్ఓ, సహకార శాఖ మానిటరింగ్ అధికారి ముఫాసిర్ అహ్మద్, రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు శాఖ అధికారులు, సంఘ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు, హమాలీలు, సంఘ సిబ్బందికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బోయిని వారి ముదిరాజ్ సంఘంలో ఘన సన్మానం

ప్రజా గొంతుక/దోమ మండలం





మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎలక్షన్ ఆఫీసర్ జి శాలిని మేడం సమ్మెక్షంలో కమిటీ పూర్తి చేయడం జరిగింది . దోమ మండలం గుండాల గ్రామంలో, ప్రాథమీక5 మత్స్య పారిశ్రామీక మార్కెటింగ్ సహకార సంఘాం లిమిటెడ్.గుండాల గ్రామం, దోమ మండల్ వికారాబాద్ జిల్లా. సీనియర్ ఇన్స్పెక్టర్,ఎలక్షన్ ఆఫీసర్ సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ప్రెసిడెంట్, బోయిని పెద్ద వెంకటయ్య. వైస్ ప్రెసిడెంట్, సాతునూరి చిన్న దస్తయ్య. సెక్రెటరీ. కుక్కల మహేష్. మేనేజింగ్ కమిటీ మెంబర్స్, తోగపురం నర్సింలు. సాతులూరి సాయప్ప. కే అశోక్. బోయిని దస్తయ్య. బోయిని వెంకటయ్య. బోయిన అశోక్. వీరిని 40 మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది...


## మత్స్య కార్మిక సంఘం ఎలక్షన్

**జిల్లా సీనియర్ శాలిని ఎలక్షన్ ఆఫీసర్ సమక్షంలో**

ప్రజా గొంతుక/దోమ మండలం







దోమ మండలం గుండాల గ్రామంలో, ప్రాథమీక5 మత్స్య పారిశ్రామీక మార్కెటింగ్ సహకార సంఘాం లిమిటెడ్.గుండాల గ్రామం, దోమ మండల్ వికారాబాద్ జిల్లా. సీనియర్ ఇన్స్పెక్టర్,ఎలక్షన్ ఆఫీసర్ సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ప్రెసిడెంట్, బోయిని పెద్ద వెంకటయ్య. వైస్ ప్రెసిడెంట్, సాతునూరి చిన్న దస్తయ్య. సెక్రెటరీ. కుక్కల మహేష్. మేనేజింగ్ కమిటీ మెంబర్స్, తోగపురం నర్సింలు. సాతులూరి సాయప్ప. కే అశోక్. బోయిని దస్తయ్య. బోయిని వెంకటయ్య. బోయిన అశోక్. వీరిని 40 మంది కమిటీసభ్యులుఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది...

## కరెంటు తీగలు తగిలి ట్రాక్టర్ డ్రైవర్ మృతి..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు:

ట్రాక్టర్ దున్నుతుండగా విద్యుత్ తీగలు తగిలి యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి మండలంలోని కొత్తలాపురం గ్రామంలో జరిగింది. ఎస్సై శివప్రసాద్ తెల్పిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చామకూరి సందీప్(21) ఇదే గ్రామానికి చెందిన రావులపాటి భాస్కర్ అనే రైతు తోటలో ట్రాక్టర్ తో దున్నుతుండగా వ్రేలాడుతున్న విద్యుత్ తీగ రోటివేటర్ కు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఆసుపత్రికి తరలించారు. మృతుని తల్లి ధనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## పెళ్లిరోజు వేడుక ఘనంగా జరుపుకున్న లక్ష ఆదిత్య కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్

ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం

నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం వెనిగండ్ల గ్రామ వాస్తవ్యులు లక్ష ఆదిత్య కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ చేగొండి రవి యాదవ్ ,యొక్క పెళ్లిరోజు వేడుక లో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మరియు మరియు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరేష్ ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ షేక్ షాకీర్, కేతపల్లి మురళి, ఎడవల్లి సంతోష్, దుబ్బ రాంబాబు, ఎడ్ల అంజి, నల్లగంతుల నాగరాజు, పెరిక నాగరాజు, పాల్గొన్నారు








## పూలే నూతన కమిటీ ఎన్నిక.

ప్రజగొంతుక ప్రతినిధి : శాయంపేట 11/06

హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో పూలే యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చెల్పూరి శ్రీకాంత్, గౌరవ సలహాదారులు నాగుల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పిట్టల వికాస్, కార్యదర్శిగా పల్లెబోయిన అఖిల్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ రిజ్వాన్, క్రీడా విభాగం కార్యదర్శులుగా బిల్లా వెంకటేష్, గిరబోయిన ప్రశాంత్, సాంస్కృతిక కార్యదర్శిగా కుక్కల దేవేందర్, సహాయ కార్యదర్శిగా తడక బద్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు పూలే అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు

## రాధక్కకు విప్లవ జోహార్లు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు






సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ విప్లవోద్యమ తొలితరం నాయకురాలు ప్రతిఘటన పోరాట ఉద్యమ నేత చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరిణి రాధక్క అనారోగ్యంతో హైదరాబాదులో మృతి చెందటం తీవ్ర విచారకరమైనది ఆమె మరణం విప్లవ ఉద్యమానికి తీవ్ర నష్టకరమైంది 1968 నుండి సిపిఎం రివిజనిస్టు సిద్ధాంత రాజకీయాలతో తెగ తెంపులు చేసుకొని సిపిఐ ఎంఎల్ ఏర్పడ్డ తర్వాత పీడిత తాడిత ప్రజల కోసం తన నమ్ముకున్న రాజకీయ విశ్వాసం కోసం జీవితకాలం కట్టుబడి మార్క్సిజం లెనిన్ ఇజం మావో ఆలోచన విధాన వెలుగులు చివరకు నిలబడింది ఉద్యమ క్రమంలో అనేక ఆటుపోట్లు ఎదురైన గుండె ధైర్యంతో ఎదుర్కొంది విప్లవోద్యమంలో అనేకమంది పక్కదారి పట్టిన తను తుది శ్వాస వరకు నమ్ముకున్న రాజకీయాల కోసం నిలబడ్డది జీవించింది ఈరోజు భారతదేశంలో హిందూ బ్రాహ్మణిజం ప్రభుత్వం ప్రజలపై అనేక రకాల హింస దౌర్జన్యాలు పాల్పడుతుంది ప్రజా ఉద్యమాలను విప్ల ఉద్యమాలను అణచివేస్తుంది ఇటువంటి పరిస్థితుల్లో ఆమె మరణం ప్రజా ఉద్యమాలకు పీడత ప్రజలకు తీవ్ర లోటు కామ్రేడ్ రాదక్కకు విప్లవ జోహార్లు సంతాపాన్ని తెలియజేస్తున్నా బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు సానుభూతిని తెలియజేస్తునం

## విద్యార్థులు ధ్యానం చేస్తే జ్ఞాపక శక్తి పెరుగును

**నేడు పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయి కాబట్టి విద్యార్థుల చేత కాసేపు ధ్యానం చేయించాలి**

**జిల్లా రజక సంఘం కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్**



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయి కాబట్టి విద్యార్థుల చేత కాసేపు పాఠశాల ఉపాధ్యాయులు ధ్యానం చేయించాలని జిల్లా రజక సంఘం కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుల్లో ప్రతి రోజూ 5 నిమిషాల పాటు పిల్లలకు యోగా, ధ్యానం చేయించాలని దీనివల్ల జ్ఞాపక శక్తి పెరుగుతుందని తెలిపారు. చదువు పట్ల పిల్లల దృష్టి మరియు ఏకాగ్రతను కూడా పెంచుతుందని అన్నారు. ఇందులో మనస్సును నిర్వీర్యం చేయడం, మన ఆలోచనలకు అనుగుణంగా ఎటువంటి మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా తరగతి రూములో ప్రశాంతమైన వాతావరణంలో ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠాలను గుర్తు చేసుకొని వారు నెమరు వేసుకుంటూ మంచి ఆలోచనలతోదిశా నిర్దేశలతో మంచి మార్గంలో ప్రయాణించాలనుకుంటారు. మరియు వాటిని సానుకూలత వైపు మళ్లించడం కూడా జరుగుతుంది. కాబట్టి ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా చాలా సంతోషిస్తారు అన్నారు.

# దేశంలో కొత్త ఒరవడికి రేవంత్ సర్కార్ శ్రీకారం

**రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క.**
**పాఠశాల ప్రారంభ రోజే రోజే యూనిఫాంలు, విద్యార్థులకు అందజేయనున్న ప్రభుత్వం.**



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 11: మొదటి రోజే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, యూనిఫామ్ అందజేయాలన్న ప్రభుత్వ లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు సకాలంలో స్టిచింగ్ పనులు పూర్తయ్యేలా, రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ప్రణాళిక బద్దంగా వ్యవహరించారు. మహిళా సంఘాల కు, స్టిచింగ్ పనులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పగించిన నాటి నుంచి, ఎప్పటికప్పుడు అధికారులను, మహిళా సంఘాలను సమన్వయ పరుస్తూ గడువు లోగా, పాఠశాలకు యూనిఫాంలో చేరేలా చర్యలు తీసుకున్నారు. దీంతో మొదటి రోజే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ అందజేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చి నందుకు ఒక లక్ష్యంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు స్టిచ్చింగ్ పనులను అప్పగించారు. యూనిఫాం స్టిచింగ్ పనులను దేశంలో తొలిసారిగా మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం అప్పగించినందుకు, మంగళవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి మహిళ సంఘాల తరుపున మంత్రి సీతక్క ధన్యవాదములు తెలియజేశారు.సకాలంలో పనులు పూర్తి చేసేలా వ్యవహరించిన మహిళా సంఘాలు, ప్రిన్సిపాల్ సెక్రటరీ, కమిషనర్, పిర్ అండ్ ఆర్‌డి, సీఈఓ సర్ప్, కల్లెక్టర్లు, సర్ప్ అధికారులకు, డిఆర్డిఒ, అడిషనల్ డిఆర్డిఒ, డిపిఓలు ఏపిమ్'%ం%, సిసి'%ం% మరియు ఇతర అధికారులను మంత్రి సీతక్క అభినందించారు. లిపాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ కి సిద్ధం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలు మొదటి రోజే అందజేస్తారు.

గతంలో స్టిచ్చింగ్ పనులను పరిమిత సంఖ్యలో టైలర్లకు అప్పగించడం వల్ల, యూనిఫాంలు ఆలస్య మయ్యేవి. పాఠశాల ప్రారంభమైన మూడు నాలుగు నెలల వరకు విద్యార్థులకు యూనిఫాంలు అందేవి కావు.లి ఈ సమస్యను గుర్తించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కొత్త ఒరవడికి శ్రీకారం చూట్టారు. దేశంలో తొలిసారిగా మహిళా సంఘాలకు స్టిచింగ్ పనులను అప్పగించింది. దీంతో పాటు 50 రూపాయలున్న కుట్టు కూలీని 75 రూపాయలకు పెంచింది తెలంగాణ ప్రభుత్వం. దీంతో మహిళా సంఘాలు యూనిఫామ్ స్టిచ్చింగ్ పనులను సవాలుగా తీసుకోని, సకాలంలో పూర్తి చేయగ లిగాయి.

రాష్ట్రంలో 64 లక్షల మంది మహిళా సంఘ సభ్యులు ఉండగా 18000 విలేజ్ ఆర్గనై షన్లు ఉన్నాయి. వారికి 15, 30,603 (ఒక జత) యూనిఫామ్ లు కుట్టాలని ప్రభుత్వం ఆదేశించగా, ఇప్పటి వరకు 90% యూనిఫాంలు పూర్తయ్యాయి. మహిళా సంఘాలు సహాయకులుగా ఈ పనిని చేసినందుకు ప్రభుత్వం తరుపున అభినందనలు తెలుపుతున్నాంలి. దానికి సుమారు %=ం%.50 క్రోర్స్ స్టిచ్చి%శీ%గ్ ఆదాయం, ప్రతి స%శీ%వత్సరం సమకూరుతుంది.భవిష్యత్ లో కూడా మహిళ సంక్షేమా కార్యక్రమాలు ద్వారా, ఇంక ఆదాయం పరమైన పనులు అప్పగించడం జరుగుతుంది. దానితో పాటు రెండవ జత, వారికి అందజేయ దానికి సందిద్ధంగా ఉన్నారు. ముందు రోజులలో ఇతర ప్రభుత్వ స్టిచింగ్ పని కూడా ఎస్ హెచ్ జి ఎస్, లకు మా ద్వారా జరుగుతుందని తెలిపారు.

## 6 గ్యారెంటీల పథకాల హామీలను వెంటనే అమలు చేయాలి

**రైతు భరోసా పథకం క్రింద 15 వేల రూపాయలు ఇవ్వాలి**
**పోడు పట్టాలు రాని పోడు సాగుదారులకి తక్షణమే హక్కుపత్రాలు ఇవ్వాలి**



ప్రజాగొంతుక జూన్ 11 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గారంటీల పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో పార్టీ మండల స్థాయి శిక్షణ తరగతులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే ఆరు గ్యారంటీల పథకాలపై దృష్టి పెట్టి ఆరు గారంటీల పథకాలు పేదలందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.6 గ్యారంటీలు పథకాల కోసం ప్రజలు గ్రామసభలలో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల దరఖాస్తులు తిరస్కరణకు గురికావడంతో ప్రస్తుత ఇస్తున్న పథకాలు లబ్ధిదారులు అందక ప్రజలు ప్రభుత్వ ఆఫీసుల వద్ద పడి కాపులు కాస్తున్నారని అన్నారు.రెండు లక్షల రుణమాఫీ తక్షణమే మాఫీ చేసి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు భరోసా పథకం కింద రైతులకు ఎకరానికి సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత పాలకులు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని అభివృద్ధిలో ఆమడ దూరంలో వుంచారని స్థానిక సంస్థలకు నిధులు కేటాయించి గ్రామ సీమలను అభివృద్ధి చేయాలని అన్నారు.ధరణిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సర్వే చేసి పోడు భూములకు పట్టాలు రాని పోడు భూములకు వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శిక్షణ క్లాసులకు టీచర్ గా వ్యవరించిన పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ,రేపాకుల శ్రీనివాస్,కొండబోయిన వెంకటేశ్వర్లు,పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,వూకంటి రవికుమార్,గౌరీ నాగేశ్వరరావు,పోడియం వెంకటేశ్వర్లు,మాలోతు రావూజా,నిమ్మల మధు,ఆదినారాయణ,పద్దం తిరుపతమ్మ,బుగ్గ వెంకట నరసమ్మ,వర్శా శ్రీరాములు,మంచాల సారయ్య,కీసర వెంకట్రావు,గోపగాని లక్ష్మీ నరసయ్య,బైరు ప్రసాద్,బేతి అమల,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ యువ నాయకుడు మాజీ ఎమ్మెల్యే తనయుడి జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల నియోజకవర్గం: మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తనయుడు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ జన్మదినం సందర్భంగా మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తో ఆశీర్వాదం తీసుకున్నారు. మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు తన నివాసంలో (ఎల్ఐసి కాలనీ)లో మంచిర్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాదె సత్యం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్, కౌన్సిలర్స్ శ్వేతా-రమేష్, శ్రీరాముల సుజాత-మల్లేష్, హాఫీజబేగం-తాజుద్దీన్, మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తోట తిరుపతి, పడాల శ్రీనివాస్, పడాల రవీందర్, కర్రు శంకర్, మహమ్మద్ రఫీ, దామోదర్, సిద్ధం గంగాధర్, మహమూద్, ఖలీల్, జట్టి చరణ్, జాడి భానుచందర్, సల్ల శ్రీనివాస్ రెడ్డి, పల్లపు రాజు మరియు యువ నాయకులు కందుల ప్రశాంత్, అంకుష్ , షకీల్ , రియజ్ , రాము, రాజు, వేణు గోపాల్ , షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను చాకచక్యంగా పట్టుకొని అరెస్ట్ చేసిన మంథని పోలీసులు...




ప్రజా గొంతుక న్యూస్/మంథని/జూన్ 11

నిందితుడు గంజాయి మత్తు కు బానిసై, తక్కువ సమయం లో ఎక్కువ మొత్తం డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యం తో గంజాయి అక్రమ రవాణా మరియు అమ్మకం నిందితుని అరెస్ట్ వివరాలు వెల్లడించిన గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్

నిందితుల పూర్తి వివరాలు

1. చకినారపు సంతోష్ తండ్రి పేరు పోచయ్య వయస్సు, 32 సంవత్సరములు కులం ఎస్సీ మాదిగ వృత్తి కూలీ గ్రామము మద్దులపల్లి మండలం మహాదేవపూర్ జిల్లా జయశంకర్ భూపాలపల్లి 2. పుల్ల ప్రశాంత్ తండ్రి పేరు రాములు వయస్సు 27 సంవత్సరాలు కులము పద్మశాలి. ఆర్/ఓ సత్య సాయి నగర్ మంథని

నిందితుడు పట్టుబడిన విధానం....

ఎ. వెంకటకృష్ణ, ఎస్ ఐ, పి సి ఎస్ దుబ్బాసి రమేష్, లూకా, మంతిని పోలీస్ స్టేషన్ బస్ డిపో వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా అందాజ ఉదయం 11 గం లకు మంథని బస్ డిపో చౌరస్తా వద్ద నిందితుడు అనుమానాస్పదంగా ప్లాస్టిక్ బ్యాగ్ తో సహా ఉండి, అనుమానస్పదంగా ఉన్న క్రమంలో అతడిని చేజ్ చేసి పట్టుకొని చూడగా అతడి బ్యాగ్ లో గంజాయి ఉండి. వెంటనే అతడిని అదుపులో కి తీసుకొని, మంథని తహసిల్దార్ ద్వారా పంచనామా నిర్వహించి నిందితుని వద్ద ఉన్న గంజాయి ని తూకం వేయించగా 1 కేజీ 70 గ్రాములు డబ్ల్యూ /ఆర్ ఎస్.26750/- గా ఉంది. ఇట్టి గంజాయి ని స్వాదినం చేసుకొని, మంథని పోలీస్ వారికి తదుపరి చర్య నిమిత్తం అప్పగించడం జరిగింది.

ఇట్టి కేసు ను దర్యాప్తు అధికారైన మంథని సిఐ ఎన్. వెంకటేశ్వర్లు, దర్యాప్తు అనంతరం నిందితులను కోర్ట్ లో హాజరు పరచడం జరుగుతుంది.

నిందితుడి పై నమోదు అయిన నేరాల వివరాలు.

1) సిఆర్. నెంబర్: 113 /2024 యు /ఎస్ 8 (సి ), 20 (బి ) (%అఅ% ) (బి ) అర్/డబ్ల్యు 43 ఓ ఎఫ్ ఎన్డీపీస్ ఎ సి టి-19 8 5 ఒ ఎఫ్ పి ఎస్ మంథని

ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ యువత ను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ.. యువత చెడు మార్గాలను అనుసరించకూడదు అని, మద్యం, గంజాయి మత్తు కు బానిసై ఆరోగ్యాలను పాడు చేసుకోవద్దని, మంచి నడవడిక తో ఉండాలని సూచిస్తూ మరియు తల్లితండ్రులు వారి పిల్లల కదలికల పై నిఘా ఉంచాలని కోరుతూ, ఎవరైనా గంజాయి అమ్మకం కాని, సేవిస్తూ కాని, కొనుగోలు చేస్తూ కాని చేస్తూ పట్టుబడితే చట్టప్రకారంగా కఠిన చర్యలు తీసుకోనబడ్తాయి అని హెచ్చరించడం జరిగింది. అంతే కాకుండా గంజాయి అమ్మకం, రవాణాల గురించి సమాచారం అందినట్లైతే వెంటనే, స్థానిక పోలీస్ అధికరులకు, డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందచేయగలరు అని అన్నారు

ఇట్టి నిందితుడిని పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన మంతిని ఎస్ఐ వెంకటకృష్ణ మరియు సిబ్బంది దుబ్బాచి రమేష్, లూకా లను ఏసిపి రమేష్ అభినందించడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడాలి :: జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ



ప్రజా గొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 11:ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడా లని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఉపాధ్యాయులను ఆదే శించారు.

మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ జంగాలపల్లి గ్రామం లో జరిగిన గ్రామ సభ బడిబాట కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్య క్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి, బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించి గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని గ్రామపంచా యతీ సిబ్బందికి సూచించారు. గ్రామాలలో ప్రత్యేకంగా విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను ఏర్పాటుచేసి విద్యార్థుల సంఖ్య గ్రామాలలో ఉండే విద్యార్థుల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పణిని, ఎంఈఓ శ్రీనివాసులు, ఎంపీడీవో రామకృష్ణ , పంచాయతీ కార్యదర్శి తిరుపతి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌడాపూర్ మండల కేంద్రానికి పరిగి ఎమ్మెల్యే రాక

**ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్**



ప్రజాగొంతుక,చౌడాపూర్: చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ మంగళవారం రోజున ఓ ప్రకటనలో మాట్లాడుతూ మండల కేంద్రం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి బాట కార్యక్రమం లో భాగంగా పాఠశాల విద్యార్థి విద్యార్థినులకు పుస్తకాల పంపిణీ మరియు యూనిఫాం అందజేసే కార్యక్రమానికి పరిగి ఎంఎల్ఏ టి.రామ్మోహన్ రెడ్డి మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో చౌడాపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచేయూచునారు.కావున మండల,గ్రామ ప్రజాప్రతినిధులు అధికారులు,విద్యార్థుల తల్లిదండ్రులు,యువకులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

## నిష్పక్షపాతంగా “బెస్ట్ అవైలబుల్ స్కీం” పాఠశాల సీట్ల కేటాయింపు :: జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 11: నిష్పక్షపాతంగా బెస్ట్ అవైల బుల్ స్కీం, పాఠశాలల సీట్లు కేటాయించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ తెలిపారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ , షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి తుల రవి , షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కీం లో సీట్ల కేటాయింపుకు లక్కీ డ్రా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా పరిధిలో షెడ్యూల్ కులాల బెస్ట్ అవైలబుల్ స్కీం పాఠశాలలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్నా విద్యా ర్థులు, వారి తల్లిదండ్రుల సమక్షంలోనే లక్కీ డ్రా ద్వారా 2024 - 25 విద్యా సంవత్స రానికి గాను ఒకటవ తరగతి లో 20 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించామని, వీరిలో 11 మంది బాలికలు , 09 మంది బాలురు ఉన్నారని , ఐదవ తరగతిలో 22 మంది విద్యార్థులకు సీట్లు కేటా యించామని వారిలో 11 మంది బాలికలు , 11 మంది బాలురు ఉన్నారని మొత్తం జిల్లా వ్యాప్తంగా 42 మంది విద్యార్థులకు సీట్లు కేటా యించమని తెలిపారు.అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి తుల రవి మాట్లాడుతూ షెడ్యూల్ కులాల విభాగంలో జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీం లో భాగంగా ములుగు మండలంలోని అరవింద పాఠశాల, సాధన పాఠశాల , మంగపేట మండలంలోని ఆదర్శ పాఠశాలలలో2024-25 విద్యా సంవత్సరానికి, ఒకటవ తరగతి, ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం జిల్లా వ్యాప్తంగా 110 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని వారిలో 42 మంది విద్యార్థి లకు, లక్కీ డ్రా ద్వారా సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాగొంతుక,చౌడాపూర్: చౌడాపూర్ మండలం,మందిపాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010 - 2011 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు మంగళవారం రోజున ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి,జ్ఞాపికను అందజేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.పూర్వ విద్యార్థులు అందరు ఒకే చోట చేరడంతో పాఠశాల ఆవరణమంతా సందడిగా నెలకొంది.ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ జీవితం లో ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఒక్కరికొకరు సహకరించుకుంటూ జీవితంలో అత్యున్నత స్థానానికి చేరుకోవాలని,ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తల్లిదండ్రులను వదలకూడదని,సమాజంలో మంచి గుర్తింపును తెచ్చుకోవాలని తెలిపారు.అనంతరం అందరు కలిసి భోజనం చేసి తదుపరి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. అనంతరం వారు చదువుకున్న జడ్పీహెచ్ఎస్ మందిపాల్ పాఠశాలలో వారి బ్యాచ్ కి గుర్తింపుగా స్వీట్ మెమోరీస్ గా సెల్ఫీలు దిగడం జరిగింది.

## తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నుండి అవార్డు అందుకున్న అధికారులకు ఘన సన్మానం



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల మున్సిపల్ కార్యాలయం లో జూన్ 05 “ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని” పురస్కరించుకొని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అవార్డులు ప్రధానం చేయడం జరిగినది. ఈ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా కోరుట్ల పురపాలక సంఘం “టి.జి.పి.సి.బి.గ్రీన్ చాంపియన్” అవార్డును హైదరాబాద్ లో ఏ.వాణీ ప్రసాద్, ఐఏఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ చేతుల మీదుగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి అందుకున్నందుకుగాను కోరుట్ల మున్సిపల్ ఆఫీస్ నందు మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతిని మరియు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోనెల మహేష్ ని మున్సిపల్ సిబ్బంది శాలువాతో సన్మానించారు.

## నాగారం మున్సిపల్ పరిధిలో పలు అక్రమ నిర్మాణాలు, షెడ్లను కూల్చివేసిన మున్సిపల్ అధికారులు



ప్రజాగొంతుక న్యూస్ నాగారం, కీసర.

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధిలో పలు అక్రమ నిర్మాణాలు షెడ్లను మునిసిపల్ అధికారులు కూల్చివేశారు. వివరాల ప్రకారం...నాగారం మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు నాగారం మున్సిపల్ పరిధిలోని అనుమతి లేకుండా నిర్మాణం చేయుచున్న అక్రమ నిర్మాణములను రాంపల్లి నందు మూడు షెడ్లను, రెండు సెల్లార్లను, నాగారంలో ఒకటి షెడ్ ను కూచి వేయడం జరిగింది, ఈ కార్యక్రమములో ఎ కావ్య టిపిఎస్, మున్సిపల్ సిబ్బంది, కీసర పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగినది. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎ కావ్య మాట్లాడుతూ ఎవరైనా ఇంటి నిర్మాణములు చేయాలనుకుంటే మున్సిపల్ నుండి పర్మిషన్ తీసుకొని నిర్మించుకోవాలని, లేని యెడల అక్రమంగా నిర్మించే ఏ నిర్మాణాన్ని అయిన కూల్చివేయడమే కాకుండా చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జమ్మికుంటలో అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు



ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

జమ్మికుంట మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు మంగళవారం రాత్రి వైభవో పేతంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళా భక్తులు అందరూ బోనం ఎత్తుకొని జమ్మికుంట నుండి జగ్గయ్యపల్లి కి వెళ్లి అక్కడ అమ్మవారికి బోనం సమర్పించుకొని భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించుకుంటారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.